

# సొంత వైద్యాలు

ఇలపావులూరి మురళీ మోహన రావు

"ఈ మధ్య ఒకటే నీరసంగా ఉంటున్నది. కాస్త పనిచేస్తేనే ఆయాసంగా ఉంటున్నది!" ఈ మాటలు సుందరి నోటివెంట వినడం వెంకట్రావుకు నూరోసారి.

"డాక్టర్ దగ్గరకు వెళ్దాం, డార్లింగ్!" ఈ మాటా వెంకట్రావు నోటివెంట వినడం సుందరికీ నూరోసారి.

"ఈ దిక్కుమాలిన నీరసంతో నా ప్రాణం పోయేట్లుంది. ఇక ఆ తరువాత నేను అనడం మీరు వినడం జరగదు!" కీచుగొంతుకతో అన్నది సుందరి.

వెంకట్రావు విలవిల్లాడాడు. "అంత మాటెందుకు ... మంచి డాక్టరెవరున్నారో ఎంక్వైరీ చేసి రేపు వెళ్దాం!" సముదాయించాడు.

నలుగురైదుగురిని విచారించగా గాయత్రీనగర్‌లో ప్రాక్టీస్ చేస్తున్న డాక్టర్ ఏ.ఆర్. రాయ్ మంచి హస్తవాసి కలిగినవాడిగా తెలిసింది. డాక్టర్ రాయ్ యువకుడే అయినా విదేశాలలో కొంతకాలం ప్రాక్టీస్ చేసి సొంత దేశాన్ని ఉద్ధరించాలనే ఆశయంతో హైదరాబాదులో సెటిలయ్యాడట.

మర్నాడు సాయంత్రం సుందరిని తీసుకెళ్లాడు. రోగులు కిటకిటలాడిపోతున్నారు.

"మై గాడ్! ఇదేం జనం! ఈ రోజుల్లో స్మశానానికి వెళ్లినా వెయిటింగ్ తప్పడంలేదు. మనకు నాలుగు గంటలు పట్టవచ్చు! ఏం చేద్దాం?' ' అన్నాడు వెంకట్రావు.

"చేసేదేముంది? ఈ పుస్తకాలతో కాలక్షేపం చేద్దాం!" అన్నాది సుందరి ఒక వీక్లీ అందుకుని.

వెయిటింగ్ అంటే వెంకట్రావుకు మహా చిరాకు. సినిమా విడుదలైన మొదటివారంలో అయితే క్యూలో వెయిట్ చెయ్యవలసి వస్తుందని ఆ సినిమా రేపు ఎత్తేస్తారనగా ఆ రోజు వెళ్తాడు. గురువారం రోజు సాయిబాబా గుడికి వెళ్ళే జనం ఎక్కువగా ఉంటారని సోమవారం వెళ్తాడు - 'జీవితమున సగభాగమ్ము నిద్దరకే సరిపోవు, మిగిలిన ఆ సగభాగం చిత్తశుద్ధి లేకపోవు' అని కవి అన్నాడే కానీ నిజానికి ఆ సగభాగం వెయిటింగ్‌లకే సరిపోతుందని వాదిస్తాడు వెంకట్రావు.

కానీ డాక్టర్ల విషయంలో అలా అనుకుంటే నష్టం మనకే కాబట్టి చచ్చినట్లు కూర్చున్నాడు.

దాదాపు తొమ్మిది గంటలకు పిలుపొచ్చింది.

డాక్టర్ రాయ్ చాలా మోడర్న్‌గా ఉన్నాడు. పరమశివుడి మెడలో పాములా రాయ్ మెడలో స్టెత్ వేలాడుతున్నది.

"గుడ్ ఈవెనింగ్. డాక్టర్! ఐయామ్ వెంకట్రావ్! దిసీజ్ మై బెటర్ హాఫ్ - సుందరి!" విష్ చేశాడు.

"రండి, రండి, కూర్చోండి!" అన్నాడు డాక్టర్ రాయ్.

"మీకు తెలుగు వచ్చా? మీ పేరు చూసి ఏ బెంగాలీయో అనుకున్నా!" ఆశ్చర్యంగా అన్నాడు వెంకట్రావు.

నవ్వాడు డాక్టర్ రాయ్. "భలేవారే! స్వచ్ఛమైన తెలుగువాడిని. మాది పెద్దాపురం. నా పేరు రాయి ఆనందరావు. అమెరికాలో ఆ పేరుతో క్లినిక్ పెడితే ఇదేదో వింత పేరులా ఉన్నదని జనం విరగబడ్డారు. మన రాష్ట్ర రాజధానిలో ఇదే పేరుతో ప్రాక్టీస్ పెడితే ఒక్కడూ రాలేదు. అందుకని ఏ.ఆర్. రాయ్ అని పేరు మార్చాను. అప్పటినుంచీ రోరింగ్ ప్రాక్టీస్!" అన్నాడు.

"ఫన్నీ!" నవ్వుతూ అన్నాడు వెంకట్రావు.

"ఆల్‌రైట్! ఇంతకూ మీ ప్రాబ్లెమ్?"

"ఈ మధ్య నాకు చాలానీరసంగా ఉంటున్నది, డాక్టర్! కంటిన్యూఅస్‌గా పావుకిలో కూరలు తరగలేకపోతున్నాను. అయిదు నిముషాలపాటు నిలబడలేకపోతున్నాను. చిన్న పనికే ఆయాసం వస్తున్నది. చాలా దిగులుగా ఉంది!' చెప్పింది సుందరి.

"ఐసీ! మీ వయస్సు?' ప్రశ్నించాడు డాక్టర్.

సుందరి సిగ్గుతో మెలికలు తిరిగింది.

"ఫరవాలేదు, చెప్పండి మేడమ్! డాక్టర్ వద్ద పేషెంటు, డైరెక్టరు వద్ద సినిమా తార సిగ్గుపడకూడదు. మీ రిచ్చే జవాబులనుబట్టి మేము ట్రీట్‌మెంట్ ఇవ్వవలసి ఉంటుంది!" చిరునవ్వుతో అన్నాడు డాక్టరు.

"ఈమధ్యనే ముప్ఫై దాటాయండీ!" నేల చూపులు చూస్తూ చెప్పింది సుందరి.

"ఈ మధ్యన అంటే ...?" సందేహిస్తూ అడిగాడు డాక్టర్.

"ఈ మధ్యనే అంటే ... ఓ నాలుగైదు సంవత్సరాల క్రితం!" చెప్పాడు వెంకట్రావు.

"ఐసీ! మీకు డయాబెటీస్ ఉందా? ఉంటే ఎప్పట్నుంచి ఉంది?"

"ఛఛఛ! నాకలాంటిదేమీ లేదండీ!"

"పోనీ, మీ అమ్మగారికి, నాన్నగారికి?"

"వాళ్లకసలు ఇలాంటివి తెలియదండీ!"

"పోనీ వారి తాతలకు కానీ, తాతల తాతలకు గానీ, కనీసం పది తరాలక్రితం వారికి కానీ ..."

సుందరికి కోపం వచ్చింది.

"మా తాత సంగతే నాకు తెలియదు. ఇక ఆయన తాతల గురించి నాకేం తెలుస్తుంది? మాదేమైనా రాజవంశమా అందరి చరిత్రలు రాసి భద్రపరచడానికి?"

నవ్వాడు డాక్టర్.

"ఆల్‌రైట్! పొద్దున్నే లేవగానే కాళ్లు లాగుతున్నట్లుంటాయా?"

"లేదండీ!"

"మధ్యాహ్నం అన్నం తినగానే కడుపు నొప్పిలాంటిది ...?"

"లేదండీ!"

"సాయంత్రం తలనొప్పి, మాడుపోటు..?"

"ఊహుఁ."

"ఉదయాన్నే ఫ్రీ మోషన్ అవుతుందా?"

"ఉదయమేం ఖర్మ? ఎప్పుడెళ్లినా ఫ్రీయే!"

"రోజూ ఎన్నిసార్లు మోషన్ అవుతుంది?"

"అబ్బ ...! ఇవేం పాడు ప్రశ్నలండీ, నాకు సిగ్గేస్తోంది."

"చూడమ్మా! మనిషి ఆరోగ్యమంతా దీనిమీదనే ఆధారపడి ఉంది. పల్లెటూళ్లలో ఉండేవారు రోజుకు రెండుసార్లు బహిర్భూమికి వెళ్తారు. అందువలన వారికి సాధారణంగా అనారోగ్యం కలగదు. కానీ సిటీల్లో ఉండేవారికి ఒక్కసారి అయ్యేసరికి దేవతలు దిగివస్తారు. మనిషి కడుపు విషభాండం. కమ్మగా మసాలాలు వేసుకుని ఘుమఘుమలాడే పదార్థాలను తింటాం. కానీ కడుపులోకి వెళ్లి మూడు గంటలైనా గడవకముందే అవి పరమ కంపుగా తయారవుతాయి. ఏరోజువారోజు విసర్జించేవారికి ఎలాంటి రోగాలూ రావు. అందుకే ఇలాంటి విషయాలు నిర్మొహమాటంగా చెప్పాలి!" లెక్చరిచ్చాడు డాక్టర్.

"ఆ విషయంలో ఏ ప్రాబ్లెమూ లేదు, డాక్టర్!"

"ఓకే! ఓకే! చేతులు, కాళ్ల తిమ్మెర్లెక్కుతాయా?"

## విజేతలు వీరే!

గత సంవత్సరంలో తెలుగు సినిమా అష్టకష్టాలు అనుభవించి చివరికి కొన ఊపిరిలో ఉన్న దయనీయస్థితిలో వేళ్లమీద లెక్కపెట్టి గలిగినన్ని చిత్రాలుమాత్రమే ఊపిరి పోశాయి. అందులో కలెక్షన్సు పరంగా చూస్తే 'తొలిప్రేమ' టాప్‌చిత్రంగా చెప్పుకోవచ్చు.

'తొలిప్రేమ'లో ఏముంది? అనే ప్రశ్నలు చాలామంది నిర్మాతలు అడిగిన ప్రశ్న.


'తొలిప్రేమ'లో ఏంలేదో ముందు చెప్పండి అని ప్రేక్షకలోకం ఇచ్చిన సమాధానం.

సాదాసీదాగా కనిపించే కరుణాకరణ్ చాలా తెలివైనవాడు. ఎక్కువగా ఆలోచించి తక్కువగా మాట్లాడే సాంకేతిక నిపుణుడు. 'తొలిప్రేమ' శతదినోత్సవసభలో పలువురిదృష్టి నాకర్షించిన కరుణాకరణ్ ప్రస్తుతం తనధ్యాస అంతా తదుపరిచిత్రం కథమీదే అంటున్నాడు.

నిర్మాతలు ఇచ్చే ఫాన్సీ ఆఫర్ శాశ్వతం కాదని, ఫాన్సీగాని నావెల్టీగాని కథలో ఉండాలి. అది ఉంటేనే నేను ఉంటాను; మీరు పలకరిస్తారు. అది లేకపోతే నేను ఉండను; ఫాన్సీ రేటూ ఉండదు" అన్నాడు తమిళంలో. అందుకే పొట్టివాడైనా, గట్టివాడనిపించుకున్నాడు.

-ఐ.ఆర్.





## ఎందుకొప్పుకున్నాడు?

ఈ మధ్య షారూఖ్ ఖాన్ ఎం.ఎఫ్.హుస్సేన్‌గారి 'గజ్‌గామిని'లోనూ, కమలహాసన్ 'మరుదనాయగం'లోనూ ఇలా కనబడి అలా వెళ్లిపోయే పాత్రలు ఒప్పుకున్నాట్ట! ఎందుకో మరి? ఆ సంగతే అతన్నడిగితే-"అవున్నిజమే. గొప్ప కళాకారులైన ఎం.ఎఫ్.హుస్సేన్, కమలహాసన్‌లాంటి వారితో నటించడం నాకెంత గొప్ప! ఆ రెండు చిత్రాలకూ కలిపి అయిదు రోజులు పని చేస్తే చాలు! నేనసలు మొదట్నుంచీ కమల్ గారి అభిమానిని! (ఇదెప్పట్నుంచి?) నేనీ చిత్రరంగంలోకి వచ్చినప్పట్నుంచీ కమల్‌గారినోసారి ముట్టుకుంటే చాలు, నా జన్మ ధన్యమై పోతుందనుకుంటుండేవాణ్ని! ఆయన గొప్పనటుడే కాక, నటనకో టెక్స్ట్ బుక్ లాంటివాడు. 'మరుదనాయగం' తప్పక గొప్ప చిత్రమై తీరుతుంది! అసలు చిత్రం మొత్తంమీద నన్నోసారి కనబడమంటే కూడా నేన్రెడీ! ఇక హుస్సేన్ గారి చిత్రమంటారా, దాంట్లో 'గ్రాండ్ మాస్టర్స్ టచ్' వుంటుంది కదా! గొప్ప కళాఖండాలు కనబడతాయి దాంట్లో. అలాంటి సబ్జెక్టు కూడా ఇంతకు ముందెప్పుడూ చేయలేదు కనుక ఒప్పుకున్నా. ఇక్కడ చెప్పుకోదగ్గ మరో విశేషమూ వుందడోయ్! అదేమిటో చెప్పెయ్యనా? నా అభిమాన నటీమణుల్లో ఒకరైన మాధురీదీక్షిత్ అందులో హీరోయిన్ కదా!" అంటున్నాడు షారూఖ్. అయినా ఈ మధ్య తమిళరంగం వారి మీద పడిందేం చెప్మా ఖాన్ గారి దృష్టి?

"ఆఁ ... ఎప్పుడన్నా ..."

"గుడ్!" దీర్ఘాలోచనలో పడ్డాడు డాక్టర్.

"నాతో ఎప్పుడూ అనలేదే?" సుందరి చెవిలో గొణిగాడు వెంకట్రావు.

"ఏదో ఒకదానికి ఊఁ అనకపోతే లోకంలో ఉండే సమస్త రోగాల లక్షణాలన్నీ దండకంలా వల్లించేట్లున్నాడు. చూద్దాం, ఏమంటాడో?" మెల్లగా చెప్పింది సుందరి.

"చూడండి, వెంకట్రావుగారూ! ఇది ఒకరకమైన న్యూరోసిస్‌లాంటిది. దీనిని జర్మనీలో రూట్‌ఫ్రాంక్ అంటారు. బ్రిటన్‌లో ఏదోమేనియా అంటారు. రష్యాలో వాయ్యోవ్ వామ్మోవ్ అంటారు. చైనాలో జింగ్‌వాంగ్ చుంగ్ అంటారు. లాటిన్లో మాయ్‌రోగ్ అంటారు. దీనిని మొట్టమొదటిసారిగా క్రీస్తు పూర్వం 342లో అరిస్టాటిల్ అనే గ్రీకు దేశంలో గుర్తించారు. వాళ్లు దీనిని 'సీక్రెట్ ప్లేగ్' అని పిలిచారు."

"దీనిని మన తెలుగులో ఏమంటారు?" అడిగాడు వెంకట్రావు.

డాక్టర్ రాయ్ కొంచెంసేపు తడబడ్డాడు. "దీన్ని ... దీన్ని ... తెలుగులో కరెక్టు వర్డ్ తెలియదు కానీ, దీన్ని నార్వేలో 'నర్‌దుర్బలింగ్' అని, హంగేరీలో ...'
'

విసుగొచ్చింది వెంకట్రావుకు.

"అబ్బ ... వాళ్లు ఏమనుకుంటే మనకెందుకు సార్?" అన్నాడు.

నవ్వాడు డాక్టర్ రాయ్.

"ఎస్ ఎస్! యూ ఆర్ రైట్! ఈమధ్య రెండు మూడు పత్రికలలో పాఠకుల ప్రశ్నలకు సమాధానాలిస్తున్నాను. ఆ అలవాటులో ..."

"మరి నా సంగతి ...?" అడిగింది సుందరి.

"చూడమ్మా! దీనికి కొన్ని మెడికల్ టెస్టులు చేయవలసి ఉంటుంది. ఏమేం చేయాలో రాసిస్తాను. 'దైవకృప డయాగ్నస్టిక్ సెంటర్'లో చేయించండి, కరెక్ట్‌గా వస్తుంది!" అని ప్రిస్క్రిప్షన్ అందించాడు డాక్టరు.

"వీటికెంతవుతుందండీ?" అడిగాడు వెంకట్రావు.

"ఎంతో కాదు, పదిహేను వందలు కావచ్చు. చేయించుకుని రేపు రండి!"

"మీ ఫీజు?"

"టూ హండ్రెడ్ రుపీస్!"

చుక్కలు కనపడ్డాయి దంపతులకు. ఆముదం కారుతున్న ముఖంతో రెండు వందల రూపాయల నోట్లు ఇచ్చి బయటపడ్డారు.

"అవ్వవ్వ! కనీసం చేయి కూడా ముట్టుకోలేదు, రెండు వందలు! దారుణం!" లబలబలాడింది సుందరి.

"ఏం చేస్తాం, ఇది బహిరంగ దోపిడీ! ఈ టెస్టులకయ్యే డబ్బులో ఈయనకు వాటా ఉంటుంది. లేకపోతే అక్కడే చేయించుకోమని ఎందుకు చెబుతాడు?" అన్నాడు వెంకట్రావు.

మర్నాడు సాయంత్రం రిపోర్టులు తీసుకుని డాక్టర్ రాయ్‌వద్దకు వెళ్లారు.

రిపోర్టులు చదువుతూ డాక్టర్ రాయ్ మందహాసం చేశాడు. "గుడ్!" అన్నాడు.

"ఏమైంది, డాక్టర్?" కుతూహలంగా అడిగాడు వెంకట్రావు.

"ఈ రిపోర్ట్‌లో ఏ లోపమూ లేదు. అయితే నేననుకున్నదే కరెక్ట్! ఇదిగో, ఈ పరీక్షలు చేయించండి. దైవకృపలోనే. వెంకట్రావుగారూ! ఇవి కూడా అయితే దాదాపు మూడు వేలు కావచ్చు. కానీ మనకు కరెక్టు ఫాల్ట్ తెలుస్తుంది. మళ్లీ రేపు రండి!"

దంపతుల ముఖాలు మాడిపోయాయి.

"వీటిని మీరనుకున్నప్పుడు నిన్న ఇవే రాసి ఉండవచ్చు కదా! అనవసరంగా పదహారు వందలయింది!" ఆవేశాన్ని అణుచుకుంటూ అన్నాడు వెంకట్రావు.

నవ్వాడు డాక్టర్ రాయ్.

"వెంకట్రావుగారూ! ఒకేసారి అన్ని పరీక్షలూ రాస్తే పేషెంట్స్ భయపడతారు. అందుకే నాలుగైదు చొప్పున రాస్తున్నాను. ఒకవేళ ముందురాసిన వాటిలో ఏమైనా తెలిసిందనుకోండి. ఇక తరువాతవి చేయించనవసరం ఉండదు! అన్నీ చేయిస్తే మీకు అనవసరమైన ఖర్చు కదా!" అన్నాడు.

"అయితే మళ్లీ రేపు రమ్మంటారా?"

"ఎస్ ... ఎస్! రెండు వందలిచ్చి ...."

"నిన్న ఇచ్చాం కదా!"

"కన్సల్టేషన్ ఏ రోజుకారోజే సార్! మీకు తెలియదా?" ముఖం కందగడ్డలా పెట్టి రెండువందలు చదివించారు.

"పాలెగాట్లో చిక్కుకున్నాం. వంద రకాల పరీక్షలు చేస్తేనే కానీ ఈ రోజుల్లో డాక్టర్లకు జబ్బేమిటో తెలియదు!" అన్నాడు వెంకట్రావు.

"ఏమోనండీ, పాపం! డాక్టరు మంచివాడిలానే ఉన్నాడు. మొత్తం ఒకేసారి చేయించమన్నా మనమేం చేయగలం?" అన్నది సుందరి.

మర్నాడు మళ్లీ వెళ్లారు.

అన్నీ చదివాడు డాక్టర్ రాయ్.

"చూడమ్మా! అన్ని రిపోర్టులూ నార్మల్. మీకు

ఇలాంటి వ్యాధి కలిగించే అంశాలేవీ వీటిలో లేవు. అయితే మరో నాలుగైదు చేయిస్తే మంచిది. వీటిని బయాప్సీ టెస్ట్ అంటారు. వీటిని చెయ్యడానికి దైవకృపలోనే మంచి స్పెషలిస్టులున్నారు!" అన్నాడు.

"వీటికెంతవుతాయి?" అడిగింది సుందరి.

"ఇవి కొంచెం కష్టమైన పరీక్షలు. నాలుగింటికి కలిపి ఏడెనిమిది వేలవుతాయి. అయినా భయపడద్దు! ఇన్ని చేయించారు కాబట్టి, ఈ నాలుగు కూడా చేయిస్తే మనం ట్రీట్‌మెంట్ స్టార్ట్ చెయ్యచ్చు!" శాంతంగా చెప్పాడు డాక్టర్ రాయ్.

రెండు వందలిచ్చి సరేనని బయటపడ్డారు.

"ఈ డాక్టరు మహమ్మద్ ఘజనీకి తమ్ముడిలా ఉన్నాడు. మనలను దివాలా తీయిస్తాడు. రేపు నల్లకుంటలో మరో స్పెషలిస్టును కలుద్దాం!" అన్నాడు వెంకట్రావు.

మర్నాడు స్పెషలిస్టు దగ్గరకు వెళ్లారు. అక్కడ ఇసుక వేస్తే రాలనంత జనం!

"అబ్బ! ఒక్కసారి సప్త సముద్రాలు పొంగి ఈ కలియుగం అంతమైపోతే ఎంత బాగుంటుంది? ఎక్కడికి వెళ్లినా పుట్టలు పుట్టలు జనం!" విసుక్కున్నాడు వెంకట్రావు.

"ఈ సిటీ వాతావరణానికి అందరికీ ఏవో రోగాలు! మా ఊళ్లో ఉన్నంతకాలం తుమ్మి ఎరుగను!" అంది సుందరి.

రెండుగంటల వెయిటింగ్ తర్వాత డాక్టర్ దర్శనం దొరికింది.

"ఇది ఒకరకం నరాల బలహీనత! ఈ పరీక్షలు చేయించండి!" అని చాంతాడు పొడుగు లిస్టు రాసిచ్చాడు డాక్టరు.

"ఇవన్నీ చేయించాం, సార్! చూడండి!" అని ఫైలు అందించాడు వెంకట్రావు.

"ఐ.సీ! వెరీ గుడ్! ఇవ్వండి!" అని రిపోర్టులు చదివాడు డాక్టర్. చదివి పెదవి విరిచాడు.

"అబ్బా ...! దైవకృపలో చేయించారా? మనీ వేస్ట్! దీంట్లో అందరూ కాంపౌండర్లు. రెండు మూడు నెలలు ఏదో లాబ్‌లో పనిచేసిన వాళ్లు. వీళ్ల రిపోర్టులు నమ్మడానికి వీల్లేదు. 'డామిట్ డయాగ్నస్టిక్ సెంటర్'లో మంచి క్వాలిఫైడ్ డాక్టర్లు ఉన్నారు. వాళ్ల దగ్గర చేయించి మళ్లీ రేపు రండి!" అన్నాడు డాక్టరు.

"ఎంతవుతాయండీ అన్నింటికీ?" అడిగింది సుందరి.

"పెద్దగా ఏమీ కాదు! పదివేల లోపల కావచ్చు. వాళ్లది మనీ మైండెడ్ కాదు!" తాపీగా అన్నాడు డాక్టరు.

డాక్టర్ ఫీజు మూడు వందలిచ్చి బయటపడ్డారు.


వెంకట్రావు చేతులు వణుకుతున్నాయి.

"ఏమైందండీ?" కంగారుగా అంది సుందరి.

"ఈ డాక్టర్లు, ఈ ఫీజులు, ఈ టెస్టులు వింటుంటే నీ నరాల బలహీనతేమో కానీ, నా నరాలు చచ్చుబడి పక్షవాతం వచ్చేట్లుంది. నీ తాళిబొట్టు అమ్మితే కానీ, ఈ పరీక్షలు చేయించలేము!" చలిజ్వరం వచ్చినవాడిలా వణుకుతూ అన్నాడు వెంకట్రావు.

సుందరి ఏడుపు ముఖం పెట్టింది.

"ఈ డాక్టర్లూ వద్దు! పరీక్షలూ వద్దు! శని పట్టి వదిలినంతవరకు వదిలించుకున్నాం. హాయిగా మా ఊరెళ్లి హోమియో డాక్టరుకు పది రూపాయలిచ్చి మందు తీసుకుంటాను!" ఒదార్చింది సుందరి. ■






## తెలుగు చిత్రంలో మహిమ!

'పర్‌దేస్' చిత్రం తరువాత విడుదలైన 'దాగ్' చిత్రం ప్రశంసలందుకుంటూంది. మహిమాచౌదరి రెండో చిత్రం ఇది. విమర్శకులుకూడా పొగడటం విశేషం. మహిమ అయితే "ఈ వ్యవధిలో నేను నా ఉచ్ఛారణను, డాన్సును, నటనను మెరుగుపరుచుకున్నాను. 'దాగ్' చిత్రంలో చాలా కష్టపడి నటించాను" అని ఓ, చెప్పేసుకుంటూంది. నిజమే మరి, విసుగూ విరామం లేకుండా స్టూడియో నుంచి స్టూడియోకు షూటింగుల కోసం తెగ తిరుగుతూంది రాత్రింబవళ్లూ. ప్రస్తుతం మహిమ నటిస్తున్న చిత్రం 'దిల్ క్యా కరే'. దీంట్లో హీరో, హీరోయిన్లెవరో తెలుసా? ఐదేళ్లుగా ప్రేమజంటగా వుండి, గత ఫిబ్రవరి నెలలో పెళ్లాడిన సరికొత్త జంట అజయ్ దేవగణ్, కాజోల్! ఇంకిప్పుడు మహిమకో తెలుగు చిత్రంలోనూ అవకాశం వచ్చింది. "నాకు తెలుగు అస్సలు రాదు. అయినా అవకాశాన్ని జారవిడుచుకోలేదు. ఇప్పుడు కొద్దికొద్దిగా తెలుగు భాష నేర్చుకుంటున్నాను" అంది మహిమ ముద్దుముద్దుగా. కానీ ఆమెను మాట్లాడనివ్వరుగా దక్షిణాది వారు! ఆమెకు తెలీదేమో!

ఎం.ఏ.